క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట



ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహం

సారవకోట: మండలంలోని మహాళింగి పంచాయతీ గాతలపేటలో నీలమణి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం నుంచి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు జరుగుతున్నాయి. అమ్మవారి విగ్రహ, యంత్ర ప్రతిష్ఠ నిర్వహించిన అనంతరం అమ్మవారి దర్శనాన్ని భక్తులకు కల్పించారు.

రూ.1.30 లక్షల ఆర్థికసాయం

పొందూరు: మండలంలోని తాడివలస జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అమెరికాకు చెందిన గ్లోబల్ ఫ్యామిలీ ఫౌండేషన్, ప్రముఖ మోటివేటర్ డేవిడ్‌కోల్ రూ.1.30 లక్షల ఆర్థిక సహాయం చేశారు. ఇటీవల తాడివలస విద్యార్థులతో మోటివేటర్ డేవిడ్ కోల్ ఆన్‌లైన్ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా 22 మంది పేద విద్యార్థులకు సైకిల్ కొనుగోలుకు రూ.లక్ష విరాళం అందించగా, గ్లోబల్ ఫ్యామిలీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ రెల్ల శ్రీనివాసరావు రూ.30 వేలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ మొత్తంతో 2ఈ మంది విద్యార్థులకు సైకిళ్లు కొనుగోలు చేస్తున్నట్లు హెచ్‌ఎం బల్ల కంటయ్య తెలిపారు.

వైఎస్సార్‌సీపీ ఎన్‌ఆర్‌ఐ విభాగం కో-కన్వీనర్‌గా విజయ



సైలాడ విజయ

పొందూరు: వైఎస్సార్‌సీపీ ఎన్‌ఆర్‌ఐ విభాగం యూఏఈ కమిటీ కో-కన్వీనర్‌గా పొందూరు మండలం రాపాక గ్రామానికి చెందిన సైలాడ విజయను నియమించారు. యూఏఈలో వైఎస్సార్‌సీపీ తరఫున పనిచేసి పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేయడంతో ఆమెకు ఈ అవకాశం కల్పించారు. తనను ఎంపిక చేసినందుకు పార్టీ అధినాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆమె తండ్రి కొంచాడ రమణమూర్తి పొందూరు మండలం పీఏసీఎస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.

పరీక్షల భయం వీడాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మాకినేని సతీష్

నరసన్నపేట: పరీక్షలంటే పదో తరగతి విద్యార్థులు భయం వీడాలని, పరీక్షల్లో చిన్న చిన్న మెలకువలు పాటిస్తే ఉత్మ ఫలితాలు సాధించవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణుడు మాకినేని సతీష్ అన్నారు. వాత్సల్యా ఐఐటీ మెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో నరసన్నపేటలో టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ పరీక్షలు రాసే ముందు విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అవగాహన సదస్సుకు 310 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆరంగి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



సత్సంగంలో పాల్గొన్న భక్తులు

సరుబుజ్జిలి: రొట్టవలస రామానందాశ్రమంలో ఆదివారం సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమం వ్యవస్థాపకులు తొత్తడి వెంకటరమణస్వామి మాట్లాడుతూ ప్రతీ వ్యక్తికి తన దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక చింతన భాగం కావాలన్నారు. ఎక్కడైతే భక్తిభావం ఉంటుందో అక్కడ మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందన్నారు. ఆశ్రమ ఆవరణలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆశ్రమం సహాయకుడు తొత్తడి వైకుంఠరావు, భక్తులు పాల్గొన్నారు.

నేడు పలు అభివృద్ధి పనుల ప్రారంభం

పోలాకి: మండలంలో రూ.25 కోట్ల అంచనా విలువ గల పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సోమవారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు మండల పరిషత్ సలహాదారుడు ముద్దాడ భైరాగినాయుడు ఆదివారం తెలిపారు. తలసముద్రంలో గ్రామ సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్, కొల్లివలస, ఈదులవలస, రాళ్లపాడు, సంతలక్ష్మీపురం, పల్లిపేట, ఆంపలాం, కొత్తరేవు, పిన్నింటిపేట, రేగుపాడు, రహిమానుపురం, బెలమర, బెలమర జంక్షన్, పాలవలస, ప్రియాగ్రహారం, దువ్వవలస, చెల్లాయివలస, గంగివలస గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, పార్టీ ముఖ్యనాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు.

ఇంటి వద్దకే రేషన్



హిరమండలంలో ఎండీయూ వాహనం ద్వారా ఇంటింటికీ రేషన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

- తీరిన క్యూ కష్టాలు
- గ్రామంలోనే రేషన్ సరుకుల అందజేత
- సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న రేషన్ లబ్ధిదారులు

హిరమండలం: గతంలో రేషన్ తీసుకోవాలంటే గంటల తరబడి నిలబడాల్సి వచ్చేది. సిగ్నల్ లేదు, ఈ-పాస్ మిషన్ పనిచేయడం లేదు మళ్లీ రావాలని చాలాసార్లు చెప్పేవారు. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇక్కట్లు పడేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంటింటికీ రేషన్ పథకం అమలు చేయడంతో లబ్ధిదారుల కష్టాలు తీరిపోయాయి. రేషన్ సరుకుల కోసం క్యూలో గంటల తరబడి పడిగాపులు పడే విధానానికి స్వస్తి చెబుతూ ఇంటి వద్దకే రేషన్ సరుకులు ఎండీయూ వాహనాల ద్వారా అందించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రతిఒక్కరూ స్వాగతిస్తున్నారు. ప్రతినెలా 1 నుంచి 10వ తేదీ వరకు ఇంటింటికీ వచ్చి రేషన్ సరుకులు అందజేయడం వల్ల వృద్ధులు, దివ్యాంగులకు మరింత మేలు జరుగుతోంది. 2021 జనవరి 21న ఈ పథకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. అప్పటినుంచి జిల్లాలో 1603 రేషన్ డిపోల నుంచి 422 ఎండీయూ వాహనాల ద్వారా 6,74,871 రేషన్‌కార్డు లబ్ధిదారులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందిస్తున్నారు.

పాతపట్నం నియోజకవర్గంలో రేషన్ లబ్ధిదారుల వివరాలు

మండలం	రేషన్ షాపులు	ఎండీయూ వాహనాలు	రేషన్ కార్డులు
పాతపట్నం	47	14	20,431
హిరమండలం	31	09	12,327
కొత్తూరు	61	17	22,759
మెళియాపుట్టి	44	12	16,776
ఎల్.ఎన్.పేట	36	07	11,021

జగనన్నకు రుణపడి ఉంటాం



ప్రతినెలా రేషన్ దుకాణానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపించడం గొప్ప నిర్ణయం. ఇప్పుడు ఒకరిపై ఆధారపడాల్సిన అవసరం లేదు. రేషన్ షాపు వద్ద పడిగాపులు కాసే పనికూడా లేదు. వృద్ధులంతా సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం.

– దీర్ఘాశి చిన్నమ్మడు, పాతహిరమండలం

ఎంతో మేలు



మనసున్న వ్యక్తి సీఎం అయితే గొప్ప పథకాలు రూపుదిద్దుకుంటాయి. వృద్ధులు, దివ్యాంగులతోపాటు అన్నివర్గాల ప్రజలకు శాశ్వతంగా మేలు జరుగుతంది. ఖర్చు తగ్గుతుంది. సమయం ఆదా అవుతుంది. పేద ప్రజలందరి తరఫున సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

– కోనంగి మాలతి, హిరమండలం

వంద రోజులు ‘ఉపాధి’ కల్పించాలి

- డ్వామా పీడీ చిట్టిరాజు



ఉపాధి సిబ్బందికి సూచనలిస్తున్న పీడీ చిట్టిరాజు

నరసన్నపేట: జిల్లా వ్యాప్తంగా ఉపాధి పనుల్లో వేగం పెంచాలని, ప్రతి వేతనదారుడికీ వంద రోజులు పని కల్పించేందుకు మండలాల్లో ఏపీఓలు తగిన చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు అన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో సిబ్బంది పనితీరుపై ఆదివారం సమీక్ష చేశారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు విధిగా ఉపాధి పని కల్పించాలని సూచించారు. వేతనదారులు రోజుకు రూ. 272 వేతనం పొందేలా ఫీల్డ్ అసిస్టెంట్లు , టెక్నికల్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో ఉపాధి పనులు జరుగుతున్నప్పటికీ రాష్ట్రంలో వెనకబడినట్లు గణాంకాల ద్వారా తెలుస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 8 వేల పనులు పూర్తయినా ఆన్‌లైన్‌లో క్లోజ్ చేయకపోవడం వల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వీటిని గుర్తించి వెంటనే క్లోజ్ చేయాలని సూచించారు. దీనిపై మండల స్థాయి సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీఓ యుంగంధర్‌తో మాట్లాడి మండలంలో జరుగుతున్న ఉపాధి పనులపై ఆరా తీశారు.

దైవచింతనతో ప్రశాంత జీవితం



పాతపట్నం: హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: మానసిక ఒత్తిళ్లతో సతమతమయ్యే వారు దైవచింతన కార్యక్రమాల్లో పాల్గొంటే ప్రశాంత జీవితాన్ని పొందవచ్చని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక ఆల్ ఆంధ్రా రోడ్డు సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో అష్టాదశ శక్తిపీఠాల మందిరాలు, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. నీలమణి దుర్గమ్మకి ప్రత్యేక పూజలతోపాటు హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లుడుతూ మానవుడు పరిపూర్ణ వ్యక్తిగా ఎదగాలంటే ఆధ్యాత్మిక మార్గం అవశ్యమని వివరించారు. నీరంజన్ పట్నాయక్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, కార్యదర్శి జి.రాము, నాయకులు పనుకు మోహన్, గ్రామస్తులతోపాటు పరిసర ప్రాంతానికి చెందిన భక్తులు పాల్గొన్నారు.

వసుంధరలో..



మెళియాపుట్టి: వసుంధరలో దుర్గమ్మకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: వసుంధర గ్రామంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదివారం పర్యటించారు. సర్పంచ్ అప్పలనాయుడుతో కలిసి గ్రామంలోని దుర్గమ్మ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. సీఎం జగన్ అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ జగనన్నను గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ సలాన చిట్టి, పోలాకి జయమునిరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి



ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: ప్రతిఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. ఉర్లాంలో వేంకటేశ్వ స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు గత మూడు రోజులుగా జరుగుతున్నాయి. చివరి రోజు ఆదివారం జరిగిన విగ్రహాల ప్రతిష్ఠలో కృష్ణచైతన్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి టీటీడీ ట్రస్టు నుంచి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించడం అభినందనీయమన్నారు. విగ్రహ ప్రతిష్ఠలో శ్రీవారి ట్రస్టు నుంచి పలువురు అర్చకులు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు సతివాడ రామినాయుడు, సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, విశ్రాంత సీఈఓ సురంగి మోహనరావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రౌతు శంకరరావు, జేసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు నడిమింటి శాంతరావు, బొబ్బాది ఈశ్వరరావు, బుద్దల రాజశేఖర్, తోట భార్గవ్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ పాదుకల శోభాయాత్ర



పాదుకలతో తిరువీధి నిర్వహిస్తున్న భక్తులు



అయోధ్య పంపించనున్న రామ పాదుకలు

సారవకోట: మండలంలోని చీడిపూడి వేంకటేశ్వర స్వామి ఆలయ నుంచి అయోధ్య శ్రీరామ పాదుకలను ఆదివారం సాయంత్రం శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. అయోధ్య శ్రీరామాలయానికి పంపించనున్న శ్రీరామ పాదుకులకు ఆలయంలో ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించారు. చీడిపూడి, అవలింగి, బుడితి గ్రామాల్లో పాదుకులకు శోభాయాత్ర నిర్వహించారు. హైదారాబాద్ నుంచి ఈ పాదుకలను తీసుకువచ్చామని, వీటిని అయోధ్యకు పంపించనున్నట్లు అర్చకులు రామానుజాచార్యులు తెలిపారు.

అనాథ చిన్నారులకు ఆర్థికసాయం



చిన్నారులకు ఆర్థికసాయం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

కొత్తూరు: మండలంలోని సిరువాడకు చెందిన హేమప్రియ పాత్రో, చాందని (తల్లిదండ్రులు కోల్పోయిన) చిన్నారులకు కొత్తూరుకు చెందిన నీలమణి దుర్గా లారీ, వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ వెంకటరమణ రూ.15 వేలు నగదును ఆదివారం అందజేశారు.

అసోసియేషన్ నిధుల నుంచి రూ.10 వేలు, సభ్యులు తమ సొంతంగా రూ.5 వేలు అందించారు. చిన్నారుల విద్య, వైద్య ఖర్చుల కోసం తమవంతు ఆర్థికసాయం అందించినట్లు సభ్యులు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు శాశనపురి సైలాన్, పిన్నింటి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులకు మెమొంటోలు అందజేస్తున్న నిర్వాహకులు

నరసన్నపేట: స్థానిక పద్మావతి జూనియర్ కాలేజీలో జిల్లా స్థాయిలో జరిగిన అబాకస్, వేదగణిత పోటీల్లో 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విశ్వం ల్యాబ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. పెన్ను, పెన్సిల్ వినియోగించకుండా లెక్కలు చేయడం (అబాకస్) పోటీలు జరిగాయి. దీంట్లో ఒకటో నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. దీంట్లో తరగతుల వారీగా ఎంపిక చేసిన 30 మందికి బహుమతులు, మెమొంటోలను నిర్వాహకులు అందజేశారు.

పోలాకి ఎంఈఓ లింగరాజు మాట్లాడుతూ ఇటువంటి పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుందన్నారు. పద్మావతి జూనియర్ కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్, విశ్వం ల్యాబ్ జోనల్ ప్రతినిధి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాతపట్నం: ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలో పేద విద్యార్థులకు ఉచితంగా ప్రవేశాలు కల్పించేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ బి.శ్రీధర్ ఆదివారం తెలిపారు. విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న పిల్లలు (అనాథలు, హెచ్ఐవీ బాధితులు, విభిన్న ప్రతిభావంతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ వర్గాలకు చెందిన పేదలు) అర్హులన్నారు. ఈ నెల 23 నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. గ్రామ సచివాలయం, మండల విద్యా వనరుల కేంద్రం, సంబంధిత పాఠశాల నుంచి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హులైన విద్యార్థులకు లాటరీ ద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయిస్తామన్నారు. పూర్తి వివరాలకు ఎమ్మార్సీలో సంప్రదించాలన్నారు.

ఉపాధ్యాయుల హౌస్ విజిట్



హౌస్ విజిట్ చేసిన ఉపాధ్యాయుడు

హిరమండలం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మెరుగైన ఫలితాల సాధన కోసం హౌస్ విజిట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పాఠశాల హెచ్‌ఎం టి.కేశవరావు ఆదివారం తెలిపారు. మేజర్ పంచాయతీ హిరమండలంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ఇళ్లకు ఉపాధ్యాయులతో కలిసి రాత్రి పూట వెళ్లి చదువుతున్నారా, లేదా అని పర్యవేక్షించారు. విద్యా సామర్థ్యాలను తల్లిదండ్రులకు తెలిపారు. పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

కాలిబాటలతో బహుళ ప్రయోజనాలు

జలుమూరు: రబీ వరిలో కాలిబాటలు తీయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని ఎంఈఓ కె.సురేష్ కుమార్ ఆదివారం తెలిపారు. కాలిబాటల వల్ల కలుపు నివారణ, ఎరువులు వేసుకోవడం, పురుగు మందులు జల్లుకోవడం తోపాటు గాలి, వెలుతురు బాగా తగిలి పంట ఏపుగా పెరుగుతుందన్నారు. పంట దిగుబడి పెరుగుతుందన్నారు. ఇప్పటికే రైతులు చాలా వరకు కాలిబాటలు తీశారని, ఇంకా తీయని వారు నాట్లు పడిన మూడు రోజులు తరువాత కాలిబాటలు తీసుకోవాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజలు



కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

గార: జొన్నలపాడు కాలనీలో రామమందిర ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా ఆదివారం సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. పురోహితులు దార్లపూడి కామేశ్వరశర్మ, బ్రహ్మశ్రీ ఆరవెల్లి బాలభాస్కరశర్మ, మావుడూరి మోహనశర్మల ఆధ్వర్యంలో సీతమ్మ తల్లి ప్రీతి కోసం మహిళలు కుంకుమార్చనలు చేశారు. ఉదయం ఆవాహిత హవనములు, సూర్యనమస్కారములు, మహాన్యాసపూర్వక మహాలింగార్చనాదులు జరిగాయి. సోమవారం ఉదయం ప్రతిష్ఠ, దర్పణ, నిజరూప దర్శనం, మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఉంటుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

మాతృభాష అభివృద్ధికి కృషిచేయాలి



మాట్లాడుతున్న బగాది వెంకటరావు

ఆమదాలవలస: మన మాతృభాష తెలుగు అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని విశ్వసాహితి కార్యవర్గ సభ్యుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు బగాది వెంకటరావు అన్నారు. పట్టణంలోని బీఆర్‌నగర్‌లో పొన్నాడ చిన్నవాడు, అప్పలనరసమ్మ గ్రంథాలయంలో విశ్వ సాహితి అధ్యక్షుడు పి.వి.ఎస్ మాష్టారు ఆధ్వర్యంలో ఆదివారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని (ఫిబ్రవరి 21) నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ప్రాముఖ్యత, భాషా పరిణామాలు, మాతృభాషగా తెలుగు భాష అభివృద్ధిని వెంకటరావు వివరించారు. మాతృభాషగా తెలుగు ఆవశ్యకత , అభివృద్ధి దశలు, భాషా నైపుణ్యాలు- వ్యక్తి వికాసానికి దోహదం చేసే క్రమం గూర్చి ఎల్ఎన్‌పేట ఎంఈఓ, కవి కుప్పిలి చంద్రమౌళి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వసాహితి కార్యదర్శి కర్నేన జనార్దనరావు, సభ్యులు ముట్నూరి సుబ్రహ్మణ్యం, ఎస్.చంద్రశేఖర్, తమ్మినేని సూర్యనారాయణ, ఎస్.వాసుదేవరావు, పూజారి సూర్యనారాయణ, పూజారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఆలయ వార్షికోత్సవాలు



ఉత్సవాలకు సిద్ధమైన వేంకటేశ్వర స్వామి

సారవకోట: మండలంలోని చీడిపూడి వేంకటేశ్వర స్వామి ఆలయ 91వ వార్షికోత్సవాన్ని మంగళవారం (భీష్మ ఏకాదశి) నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఈ ఉత్సవాలు నాలుగురోజు పాటు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారి కల్యాణంతో పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నాల్గోరోజు స్వామి వారి చక్రతీర్థ స్నానాలు స్థానిక ఎర్రన్నాయుడు కోనేరులో చేపట్టనున్నట్లు తెలిపారు.

ఆదిత్యుడిని దర్శించుకున్న విశాఖ సిటీ పోలీస్ కమిషనర్

అరసవల్లి: మాఘ మాసం రెండో ఆదివారం సందర్భంగా పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు అరసవల్లి సూర్యనారాయణస్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో డి.ఎల్.వి. రమేష్‌బాబు, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మలు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు.

అనంతరం వారికి ప్రత్యేకంగా వేదాశీర్వచనాన్ని అందజేసి తీర్థప్రసాదాలను స్వామివారిని విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యనార్ తొలిసారిగా ఆదిత్యుడ్ని దర్శించుకున్నారు. ఆలయ విశిష్టతను ఆయనకు శంకరశర్మ వివరించారు. ఈయన వెంట బెహరా గిరిపట్నాయక్ తదితరులున్నారు. అలాగే విజయవాడ టెలికాం సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.శేషాచలం కూడా తొలిసారిగా స్వామివారిని దర్శించుకున్నారు. సౌత్‌సెంట్రల్ రైల్వే ఉన్నతాధికారి, ఐఆర్ఎస్ అధికారి ఉన్నం అక్కిరెడ్డి కూడా ఆదిత్యున్ని దర్శించుకొని పూజలు చేశారు. వీరికి ఆలయ ఈవో డిఎల్‌వి రమేష్‌బాబు, సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు.